అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు డిమాండ్

- రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 2 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న అంగన్వాడీల జీతానికి అదనంగా వెయ్యి రూపాయలు మన రాష్ట్రంలో పని చేస్తున్న అంగన్వాడీలకు ఇస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి మరిచిపోవడం తగదని, ఇప్పటికైనా హామీని వెంటనే నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.కామేశ్వరరావు డిమాండ్ చేశారు. హామీ నెరవేర్చాలని అంగన్వాడీలు 34రోజులుగా సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఎస్.కోట మెయిన్ రోడ్డులోని నానిగిరి వీధిలో ఆదివారం వేసిన భోగి మంటల్లో ప్రభుత్వం జారీ చేసిన జీఓ 2 ప్రతులను కామేశ్వరరావు, సీపీఐ నాయకులు వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 4సంవత్సరాల 9 నెలలు కాలం గడిచినా ముఖ్యమంత్రి కిమ్మనకుండా ఉండటం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. 15 సంవత్సరాల కిందట నిలిపేసిన ఎస్మా చట్టాన్ని మళ్లీ తీసుకొచ్చి అంగన్వాడీలపై ప్రయోగించటాన్ని తప్పుబట్టారు. ఇప్పటికైనా అంగన్వాడీ కుటుంబాలకు పండుగ దినాల్లో సంతోషం నింపేలా చూడాలని, వెంటనే జీఓ 2ని ఉపసంహరించాలని కామేశ్వరరావు సూచించారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తోందని, ప్రభుత్వం సమస్యను పరిష్కరించని ఎడల పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది క్రిష్ణ, జిల్లా నేత కండిపల్లి భీముడు, మండల కార్యదర్శి మోపాడ మధు, సహాయ కార్యదర్శి షేక్ స్వామి, సీపీఐ అనుబంధ కళాసీ, ఆటో యూనియన్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

బొత్సకు శుభాకాంక్షలు తెలిపిన అవనాపు దంపతులు

విశాలాంధ్ర-విజయనగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖా మాత్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ ను వైసీపీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనపు విక్రమ్, డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు ఆదివారం విజయనగరం లోని మంత్రి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు అందరూ ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, సుఖః సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి బొత్స ఆకాంక్షించారు.

అరాచక పాలన పోవాలి - ప్రజా పాలన రావాలి

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రంలో అరాచక పాలన పోవాలి.. ప్రజా పాలన రావాలని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. పట్టణ పరిధిలో మంగళ వీధిలో ఆదివారం జనసేన శ్రేణులు ప్రజావ్యతిరేక జీవోలను రద్దు చేయాలంటూ జీవో కాపీలను భోగి మంటల్లో వేశారు.ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విధ్వంసకర పాలనను కొనసాగిస్తూ సైకో ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో వనరుల దోపిడీ, బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెరిగాయని విమర్శించారు. జగన్ రెడ్డి పాలనను ప్రశ్నిస్తే ఎంతటి వారిపైనైనా అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదని, రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని మండిపడ్డారు. వైసిపి పాలనలో హంగు, ఆర్భాటమే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రంలో ఖూనీ చేయబడ్డ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. జగన్‌రెడ్డి వైఫల్యాలు, అవినీతి, అరాచక పాలనను ప్రజలకు వివరించాలన్నారు.వచ్చే ఎన్నికల్లో సైకో పాలనకు చరమగీతం పాడి, ప్రజా పాలనను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వజ్రపు నవీన్ కుమార్ , ఏంటి రాజేష్, ఎమ్ .పవన్ కుమా,అడబాల వెంకటేష్ నాయుడు, పృథ్వీ భార్గవ్, గురజాపు వెంకటేష్ , కంది సురేష్, కర్రోతు అప్పలనాయుడు, హిమంత్ , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నసంతర్పణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి గ్రామంలో డిసిసిబి డైరక్టర్ పాండ్రంకి సంజీవి చేతుల మీదుగా కుటుంబసభ్యులు అంతా కలిసి ఆదివారం నిరుపేదలకు దుప్పట్లును పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ముగింపు నేపధ్యంలో భోగీ పండగ రోజున ఈదుప్పట్లును పంపిణీ చేయడమే కాకుండా గ్రామస్థులకు అందరికీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సంజీవి కుటుంబసభ్యులు అప్పలసూరమ్మ, కుమారుడు రామకృష్ణ, కోడలు సంతోషితోపాటు చందక అరసవిల్లి,విజినిగిరి అప్పలరాజు, పతివాడ బలరామ్, మజ్జి హరికృష్ణ ఎస్. అప్పలరాజు,గేదెల రమణబాబు, పాండ్రంకి అప్పలరాజు, పాండ్రంకి నాని, రెడ్‌క్రాస్ జిల్లా యాజమాన్య కమిటీ సభ్యుడు కె.మురళి , గ్రామానికి చెందిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట శివారు పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలతో శారీరక వ్యాయామం లభిస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా నడక, వ్యాయామం లేదా క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సి రాకోటి దారగిరి, నాయకులు వెంకటరమణ, సతీష్, అర్జున్, వాకాడ రమణ పాల్గొన్నారు.

మన వేపాడ - మన నేస్తం నిరుపేదలకు ఆపన్నహస్తం

21 మందికి 18రకాల సంక్రాంతిసరుకుల పంపిణీ

ఒక్కొక్కరికి రూ.1000 విలువ గల నిత్యావసరాలు

విశాలాంధ్ర-వేపాడ : మన వేపాడ- మన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థపేరున చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయక మని చెప్పాలి.గ్రామంలో ఎవరు ఆపదలో ఉన్నా వెంటనే ఆపన్నహస్తం అందిస్తూ నిరుపేదల కళ్ళల్లో ఆనందం సంతృప్తిని నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టగా తాజాగా నిరుపేదలు కూడా ఆనందంగా సంక్రాంతి జరుపుకోవాలని తలంపుతో గ్రామంలోని 21మందికి 18రకాల సంక్రాంతి సరుకులు అందించి శెభాష్ అనిపించుకున్నారు. ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ గల భోజనం పార్సిల్, తువ్వాలు, 5కేజీల బెల్ రైస్ బ్యాగ్, ఒక లీటరు ఆయిల్ ప్యాకెట్, కేజీ గోధుమ పిండి, కేజీ ఉప్మా రవ్వ, అరకేజి సేమియా ప్యాకెట్, పావు కేజీ వేరుసెనగ, అరకేజి బెల్లం, సాల్ట్ ప్యాకెట్, సంతూర్ సబ్బు, క్లినిక్ ప్లస్ షాంపూ, కొబ్బరి నూనె, టూత్ పేస్ట్, టూత్ బ్రష్, నాలుక బద్ద, బట్టల సబ్బు, గిన్నెలు తోముకునే సబ్బు ఒకటి చొప్పున 21మందికి అందజేయడంతో లబ్ధిదారులు , గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

రైతును ఆదుకోండి

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణం గొల్లపల్లి 11వ వార్డ్ నివాసం ఉంటున్న ఒక చిన్న చిరు రైతు బొబ్బది కృష్ణ అనే వ్యక్తి తమ పొలములో అమ్మకానికి నిల్వచేసిన వరి ధాన్యం బస్తాలు ను గుర్తు తెలియని వ్యక్తులు కొంత మంది దహనం చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు సంఘటన స్థలానికి చేరుకొని తాసిల్దార్ డోల రాజేశ్వరరావు కు సమాచారం అందించారు. తాసిల్దార్ డోల రాజేశ్వరరావు, వీఆర్వో గోట్టాపు సింహాచలం లు ఘటన స్థలానికి చేరుకుని రైతుతో జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన బాధిత రైతుకు పరిహారం అందేలా తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ సావు తహశీల్దార్ డోల రాజేశ్వరరావు ను కోరారు. కాలిపోయి మిగిలిన ధాన్యాన్ని మిల్లర్లతో మాట్లాడి ఆ వరి ధాన్యాన్ని మిల్లర్ కి తరలించారు.

అమ్మవారి దేవాలయంలో సంక్రాంతి సంబరాలు

విశా లాంధ్ర- విజయ నగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం చదురు గుడి వద్ద ఆలయ ఈవో కేఎల్ సుధారాణి ఆధ్వర్యంలో భోగి మంటలు వేసి సంబరాలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణమంతా పూలతో విశేష అలంకరించారు ఈ సందర్భంగా ఈవో కేఎల్ సుధారాణి మాట్లాడుతూ భోగ భాగ్యాలతో భక్తులందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నాంఅన్నారు. ముందుగా చదురు గుడి దేవాలయంలో ఉదయం ఆలయ అర్చకులు ఏడిద వెంకటరమణ, బంటుపల్లి వెంకట్రావు శ్రీ పైడితల్లి అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం పొంగులు, పంచదార చిలకలతో నైవేద్యం సమర్పించి విశేషాలంకరణ చేశారు.భోగి పండుగ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి దేవాలయం వద్దకు ఉదయం ఐదు గంటలకే భక్తులు విచ్చేసి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కుబడులను సమర్పించుకున్నారు. దేవాలయం వద్దకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సీనియర్ అసిస్టెంట్ ఏడుకొండలు , అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు.

రెల్లివలస లో టిడిపి నాయకులు బట్టలు వితరణ

విశాలాంధ్ర-పూసపాటి రేగ: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తమ పాలిత గ్రామంలో పేద ప్రజలు ఎవరు కొత్త బట్టలు లేకుండా పండుగ జరుపుకోకూడదని మంచి ఉద్దేశంతో రెల్లివలస గ్రామానికి చెందిన సర్పంచ్ ఇజ్జురౌతు అప్పాల రాజు,భర్త ఈశ్వరావు, వెంపటాపు రమేష్ నాయుడు, సూర్యనారాయణ కలిసి 8 లక్షలు విలువచేసే బట్టలు మహిళలకు చీర, మగవారికి పంచి తవ్వాలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-భోగాపురం: జిల్లా వైసిపి కోశాధికారి కందుల రఘుబాబు విశాలాంధ్ర నెల్లిమర్ల నియోజకవర్గ కేలండర్ -2024 ను ఆదివారం భోగాపురంలో ఆవిష్కరించారు. అక్షరాక్షరమే అభ్యుదయంగా పేద ప్రజల సమస్యలపై విశాలాంధ్ర దినపత్రిక ఎనలేని పోరాటంచేస్తుందని ఆయన అన్నారు. అలాగే ప్రజలందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మకర సంక్రాంతి,ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని, పండుగ తెచ్చే సంబరాలతో పల్లెలో ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొమ్మూరు సుభూషణరావు,పదాల భాను ప్రకాష్,కొమ్మూరు చిన్న బాబు,కొమ్మూరు శ్రీధర్, పోతల సుందరరావు, రామిశెట్టి వెంకటరమణ, పుట్టెపు సత్యనారాయణ, పుట్టెపు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ చేసిన చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం పట్టణం కొత్తపేట, సంపత్ వినాయకస్వామిని జిల్లా పరిషత్ చైర్మన్, వై.యస్.ఆర్. సీ.పీ.జిల్లా అధ్యక్షులు లిమజ్జి శ్రీనివాస రావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు లిసిరి సహస్రలి దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ ధర్మకర్త యడ్ల పైడి రాజు ఏర్పాటు చేసిన సంక్రాంతి కానుకలు, చీరలు, దుప్పట్లను సిరి సహస్ర పేదలకు పంపిణీ. చేశారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు తోట వాసు,సెక్రటరి జాకీర్ హుస్సేన్,శివ రామకృష్ణ ,శ్రీనివాస్,రమేష్,జగదీష్ తదితరులు. పాల్గొన్నారు.

మండల పరిధి గ్రామాల్లో ఘనంగా భోగి పండుగ వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట :ఎస్.కోట మండల పరిధి గ్రామాల్లో ఆదివారం భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువత కర్ర దుంగలతో ఎక్కడికక్కడ తెల్లవారుజామునే భోగి మంటలు వేసారు. అందులో సంప్రదాయం ప్రకారం చిన్నారులు కొత్త బట్టలు ధరించి పిడకల దండలను భోగి మంటల్లో వేసి దండం పెట్టి మసి బొట్లు పెట్టుకోవడం కనిపించింది. అందరూ ఉత్సాహంగా ఆటపాటలతో గడిపారు.

అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడాలి :సిటూ

విశాలాంధ్ర-బెలగాం : భోగి పండుగ సందర్బంగా ఎస్మా జీవోలు రద్దుచేయాలని, అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, ప్రభుత్వ మొండివైఖరి నశించాలని అంగన్ వాడీలు, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె శిబిరం వద్ద రంగవల్లికలు, భోగిమంటలు వేసి భోగి మంటల్లో ఎస్మాచట్టం జీఓ నెంబరు 2 కాపీలు వేసారు. అంగన్వాడీల జీతాలు పెంచాలని, 34వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం బయట సమ్మె శిబిరం వద్ద సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు వారాడ ఇందిర, అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ సాలూరు గౌరీమణి, సెక్టార్ లీడర్స్ ఎం. గౌరీ, కె. రాజేశ్వరి, బి. శాంతి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, ప్రభుత్వ మొండివైఖరి నశించాలని, నినాదాలు ఇస్తూ ఎస్మా జీవోలు భోగి మంటలలో దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పడాల రాజశేఖర్, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, వరలక్ష్మి, గిరిజ, అంగన్వాడి వర్కర్లు & హెల్పర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ప్రధాన మంత్రి వర్చువల్ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-పార్వతీపురం : పిఎం జన్ మాన్ లో భాగంగా పివిటిజిలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సోమవారం నేరుగా మాట్లాడనున్నారు. ఈకార్యక్రమం వర్చువల్ కాన్ఫరెన్స్ విధానంలో జరుగుతుందన్నారు. అన్ని ఐటిడిఏల పరిధిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేంద్రన్యాయశాఖమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సీతంపేట ఐటిడిఎ నుండి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. జిల్లాలో గల సీతంపేట, పార్వతీపురం ఐటిడిఎ పరిధులలో గల పివిటిజిలు ఇందులో పాల్గొని ప్రధాన మంత్రితో నేరుగా మాట్లాడనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం జరుగుతుంది. ఇందుకు తగిన ఏర్పాట్లు ఆయా ఐటిడిఎల సమావేశమందిరాల్లో అధికారులు పూర్తిచేశారు.

భోగిమంటల్లో ఎస్మా జీవోలను దహనంచేసిన అంగన్వాడీ కార్యకర్తలు



విశాలాంధ్ర-సీతానగరం: మండలకేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మె 34వ రోజుకు చేరుకుంది.ఆదివారం సమ్మెలో భాగంగా ప్రభుత్వం జారీచేసిన ఎస్మా జీవో ప్రతులను భోగీమంటలో వేసి దగ్ధం చేశారు.సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించక పోగా అనేక రకాలుగా నిర్బంధాలకు, ఒత్తిళ్లకు గురిచేస్తూ అమానుషంగా తీసుకువచ్చిన ఎస్మా జీవోలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఎస్మా జీవోలను రద్దు చేయాలని, సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు మరిశర్ల సునీత, ఝాన్సీ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగభాగ్యలు కలుగజేసే భోగీ పండుగ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అన్ని గ్రామాలలో వాడ వాడలా భోగి పండుగ ఆదివారం ఘనంగా జరిగింది.వేకువజామున అన్ని గ్రామాల్లో బోగీ మంటలు వెలిగించి అంతా కలిసికట్టుగా ఉండి అక్కడకు విచ్చేసి పండుగ గూర్చి చర్చించుకోవడం గమనార్హం. హరిదాసు ఆశీర్వాదాలు, గొబ్బెమ్మల రంగవల్లికలు "భోగి" మంటల భోగభాగ్యాలు, "సంక్రాంతి" సంబరాల సరికొత్త సుఖశాంతులు, "కనుమ" కనువిందు పాడి పంటలు, కమ్మని ఆయురారోగ్యాల కుటుంబ అనుబంధాలు ఆత్మీయతగా మాట్లాడుకోవడం సర్వత్రా కనిపించింది. ఈఏడాది వరిపంట దిగుబడి బాగా రావడం వల్ల సంక్రాంతి పండుగ కూడా ఆనందంగా జరుపుకోనున్నట్లు అంతా తెలిపారు. బోగీనాడు పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

భూమి హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: రైతులకు నష్టదాయికమైన భూమిహక్కులచట్టాన్ని రద్దు చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్షుం నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిఈశ్వరరావులు తెలిపారు.ఆదివారం వారిఆధ్వర్యంలో చినబోగిల, అంటిపేట, రామవరం,లచ్చయ్యపేట తదితర గ్రామాల్లో జీవోకాపీలు భోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈసందర్బంగా రైతు సంఘ నాయకులు రెడ్డి లక్షునాయుడు, ఆర్ ఈశ్వరరావులు మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్య సంస్థ సలహా మేరకు నీతి ఆయోగ్ 2019లో ప్రతిపాదించిన ఈచట్టం దేశంలో ఆమోదించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో రైతులకు తీరని నష్టం జరుగుతుందని తెలిపారు.లొంగుబాటు2008లో పార్లమెంట్ ఆమోదించిన సమగ్ర భూసర్వే చట్టంలోనే రాష్ట్ర ల్యాండ్ అథారిటీ ఏర్పాటు చేయడం న్యాయవ్యవస్థకు సంబంధం లేకుండా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం ఉంది, దీనివలన ఆంధ్రప్రదేశ్ భూయజమానులకు అనేక కష్టాలు రావడం వల్ల గ్రామాల్లో అంతరకలహాలు అనేకంగా ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది కావున వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని ఈరోజు భోగి సందర్బంగా జీవో కాపీలను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు బొరప రెడ్డి అప్పారావు, చందనపల్లి కృష్ణ,చిట్టి సూర్యనారాయణ, పైల విశ్వనాథం, పాపారావు తదితరరైతులు పాల్గొన్నారు.

ముగిసిన ధనుర్మాస పూజలు : ఘనంగా గోదాదేవి కళ్యాణం

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, లచ్చయ్యపేట శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో, గెద్దలుప్పి కూడలిలో ఉన్న శ్రీసత్యనారాయణ స్వామిఆలయంలో, సుమిత్రాపురం గ్రామంలోను గతనెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస పూజలు ఆదివారంతో ముగిశాయు.గత నెలరోజులుగా శాస్త్రోకంగా గోవింద నామస్మరణతో స్వామివారికి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆదివారం గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. బోగిపండుగ నాడు గోదా దేవి కళ్యాణం జరగడంతో గోవింద భక్తులతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. ఈఏడాది కార్తీకమాసం, ధనుర్మాసం వెంట వెంటనే రావడం వల్ల భక్తులలో ఆధ్యాత్మిక పెరిగింది.



ఘనంగా జరిగిన 1985-86 పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమం ఆదివారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. అప్పట్లో తమకు చదువు చెప్పిన గణిత ఉపాధ్యాయుడు రెడ్డి అర్జునరాయుడు, తెలుగు, హిందీ ఉపాధ్యాయులు శీర గంగునాయుడు, జామిసూరిదేసులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మీసాల సన్యాసిరావు, ఉపాధ్యాయులుతో పాటు పూర్వవిద్యార్థులు వాకాడ పారి నాయుడు, పోల నత్యనారాయణ (పిఎస్ ఎన్) వై సత్యంనాయుడు, ఏ.వెంకటరావు, కృష్ణ కుమార్, ఆల్లక రవి, ఆరిశెట్టి గోవింద, అల్లక వెంకటరమణ, దుక్క సత్యనారాయణ, దాసరి వాసు, బలగ లక్ష్మణరావు, మర్రాపు సరోజినీ, నల్ల అనురాధ, వివిఎస్ శర్మ, బోను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మూడు మండలాల్లో 'పల్లె పిలుస్తోంది.. రాకదలిరా కార్యక్రమాలు

టీడీపి నియోజకవర్గ ఇంచార్జి బోనెల

విశాలాంధ్ర- పార్వతీపురం: సంక్రాంతి, భోగి పండుగలు సందర్బంగా నియోజకవర్గంలో మూడుమండలాలు, పురపాలక సంఘంలో పల్లెపిలుస్తోంది రా కదలిరా కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్రపిలుపు తెలిపారు. భోగిరోజున ప్రభుత్వం తీసుకొచ్చిన పనికిమాలిన జీఓలను వాడవాడలా జరిగే భోగిమంటల్లో వేసి తగలబెట్టడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగనాడు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగ్గులను బాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలపైన వేయాలని కోరారు.ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమాలకు సంబందించి ఫోటోలు అప్‌లోడ్ చేయాలని, సోషల్ మీడియాలో కూడా పెట్టాలన్నారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: కలెక్టరు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టరు నిషాంత్ కుమార్ తెలిపారు.భోగ భాగ్యాల భోగి, సకల శుభాల సంక్రాంతి, కన్నుల పండుగగా కనుమ పండుగలు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని కోరారు. జిల్లా ప్రజలతో పాటు జిల్లా అధికార యంత్రాంగంకు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తునట్లు తెలిపారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.భోగ భాగ్యాల భోగి, సకల శుభాల సంక్రాంతి, కన్నుల పండుగగా కనుమ పండుగలు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని కోరారు. జిల్లా ప్రజలతో పాటు జిల్లా అధికార యంత్రాంగంకు, పోలీస్ సిబ్బందికి కూడా శుభాకాంక్షలు తెలియజేస్తునట్లు అయన తెలిపారు.

ప్రజలకు ఎమ్మెల్యే జోగారావు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్సీపీ శ్రేణులకు, జిల్లా అధికార యంత్రాంగంకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే జోగారావు ఒక ప్రకటనలో తెలిపారు.భోగ భాగ్యాల భోగి, సకల శుభాల సంక్రాంతి, కన్నుల పండుగగా కనుమ పండుగలు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని కోరారు.

నియోజక వర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

టీడీపి నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర

విశాలాంధ్ర, పార్వతీపురం: పార్వతీపురం నియోజక వర్గప్రజలకు, టీడీపిశ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు జిల్లా అధికార యంత్రాంగంకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు టీడీపి నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.భోగ భాగ్యాల భోగి, సకల శుభాల సంక్రాంతి, కన్నుల పండుగగా కనుమ పండుగలు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని కోరారు.

కళలకు కాణాచి, పుట్టినిల్లు విజయనగరం

డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కళలకు కాణాచి, పుట్టినిల్లు అయిన విజయనగరంలో ఎప్పుడూ సంస్కృతీ సంప్రదాయాలు పరిఢవిల్లుతాయని విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. ఆనంద గజపతి ఆడిటోరియంలో వాజీ చానల్ నిర్వహించిన రంగోలీ, మెగా హౌసీ లక్కీ డ్రా విజేతల బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయానికి ప్రతిబింబంగా వాజీ ఛానల్ కార్యక్రమాలు అలరిస్తున్నాయని అన్నారు. మహిళలలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీయడమే కాక సాంప్రదాయాలను సంస్కృతిని గౌరవించేలా వ్యవహరిస్తున్న వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు .కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయనగరం ప్రజల్లో వాజీ ఛానల్ రంగోలి పోటీలు అంతర్భాగం అయిపోయాయని ,ఈ ఏడాది హైదరాబాద్ , గుంటూరు ,విజయవాడ ,నెల్లూరు ,విశాఖపట్నం నుండి పెద్ద ఎత్తున మహిళలుపాల్గొన్నారు అని అన్నారు. రంగోలీ పోటీలలో మొదటి మూడు స్థానాలను ఉమాదేవి, బి.మాధవి, జి.ప్రత్యూష సాధించారు. అనంతరం మెగా హౌసీ లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించేందుకు కేవలం పోటీలు నిర్వహించడమే కాక ఎంతో విలువైన బహుమతులను ఇస్తూ ఈ రకమైన కార్యక్రమాలు సుదీర్ఘకాలంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు .గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కే ఏ నాయుడు మాట్లాడుతూ విజయనగరం ప్రజలకు ప్రతి ఏడాది సంక్రాంతి కంటే ముందుగానే వాజీ ఛానల్ పండుగ తీసుకువచ్చి వారి ముంగిళ్ళలో ఆనందోత్సాహాలను నింపుతుందని అన్నారు .జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మాట్లాడుతూ వాజీ ఛానల్ రాజకీయాలకతీతంగా వ్యవహరిస్తూ నాణ్యమైన వార్తలుకు ప్రాధాన్యతనిస్తూ అందరినీ సమాన భావంతో చూస్తుందని అన్నారు . కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గుండమ్మ కథ సీరియల్ ఫేమ్ పూజ మూర్తి మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గణపతినీడి శ్రీనివాసరావు అభినందనీయులని,ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొన్న అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో నర్తనశాల ,అమృత శ్రీ వర్షిణి స్కూల్ ఆఫ్ డాన్స్ అండ్ మ్యూజిక్ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది .

ఎస్‌కోట ప్రీమియర్ లీగ్ విజేత 'యశ్వంత్ 11స్'

ద్వితీయ స్థానంలో సింగపూర్ హార్సెస్

విశాలాంధ్ర, శృంగవరపుకోట : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆర్థిక సహకారం, నేతృత్వంలో నిర్వహించిన శృంగవరపుకోట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతగా 'యశ్వంత్ 11స్' నిలవగా ద్వితీయ స్థానంలో సింగపూర్ హార్సెస్ నిలిచింది. ప్రథమ విజేతకు రూ.50వేలు, ద్వితీయ విజేతకు రూ.35వేలు, మ్యాన్ అఫ్ ది సిరీస్ : ప్లేయర్ అఫ్ ది సిరీస్ : గేదెల విజయ్‌కుమార్, బెస్ట్ బాట్స్మన్ : గోపిశెట్టి సాయి కుమార్, బెస్ట్ బౌలర్ : దొంకాడ ఈశ్వరరావు (రైనా) తదితరులు నిలిచారు. విజేతలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ, పార్టీ నాయకులు నగదు బహుమతులను ఆదివారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ క్రికెట్ టోర్నీని విజయవంతం చేసిన యువతను అభినందించారు. కార్యక్రమంలో లగుడు రవి కుమార్ (టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు -జామి),గొరపల్లి రాము(టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు - కొత్తవలస),గొంప వెంకటరావు (టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు- వేపాడ), రాయవరపు చంద్ర శేఖర్(విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు),రెడ్డి పైడి బాబు (మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు - జామి),గుమ్మడి భారతి (నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు), జుత్తాడ రామసత్యం(మండల పార్టీ సెక్రటరీ-ఎస్.కోట),ఇప్పాక త్రివేణి గారు(మాజీ సర్పంచ్ -జామి), మరియు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ రోగలకు తగిన పోషకాహారం అవసరం

భీమసింగి సర్పంచ్ వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-జామి: క్షయరోగులకు తగిన పౌష్టికాహారం అందాల్సి వుందని, అందుకు తగిన రీతిలో దాతల సహకారం సైతం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భీమసింగి సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి అన్నారు. ఆదివారం గ్రామంలోని సభ్ సెంటర్‌లో టిబితో బాధపడుతున్న పలువురు రోగులకు పౌష్టికాహరం అయిన పలు వస్తువులను ఆమె అందజేసారు. ఈసందర్భంగా ఆమె భర్త, వైసీపీ నాయకుడు జొన్నాడ సత్యంనాయుడు మాట్లాడుతూ భోగీ సందర్భంగా టిబి రోగలుకు ఈపంపిణీ చేయాలని భావించి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పండగ రోజున ఇలా పౌష్టికాహరం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనుచరులు శ్రీను, ధనుంజయ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో భోగి వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, బొడ్డవరలోని తన నివాసం వద్ద భోగిమంటలు వేసి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సంక్రాంతి పెద్ద పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడుని ప్రార్ధించానని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు.

ఘనంగా గోదా రంగనాధ కళ్యాణం

విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం పెద్దవీధిలో వేంచేసి ఉన్న శ్రీరామాలయంలో గోదా రంగనాధ కళ్యాణంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గురునాథ శర్మ, రాధాకృష్ణ మూర్తి, హర్షవర్ధన్ ల ఆధ్వర్యంలో ఆలయ దర్మకర్తలు కొమ్మూరు సుభాషణరావు దంపతులు పాల్గొని వేదికలో ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠింపజేసి మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు.ధనుర్మాస ముగింపు సందర్భంగా ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న సేవల్లో భాగంగా భోగి పర్వదినాన్ని పురష్కరించుకొని గోదాదేవి రంగనాథస్వామి కళ్యాణాన్ని శాస్త్రోక్తవిధానంతో పురోహితులు నిర్వహించారు. కన్నులపండువగా జరిగిన కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో శివరామ భక్త మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నగరంమంతా పండగ శోభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సంక్రాంతి పండుగ అంటే తెలుగు వారికి అత్యంత ప్రధానమైన పండుగ కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా కుటుంబ సమేతంగా జరుపుకునే పండుగ కావడంతో జిల్లా నలుమూలల నుండి ప్రజలంతా మార్కెట్ కు రావడంతో నగరంలో ఎటు చూసినా భారీగా జన సందడి కనబడింది. ముఖ్యంగా ఎక్కువ మంది పెద్దలకు బట్టలు చూపే విధానం ఉండడంతో కుటుంబ సభ్యులతో నగరంలో ప్రజలే కాకుండా జిల్లా నలుమూలల నుండి వచ్చిన వేలాది మందితో బట్టల దుకాణాలన్నీ కిట కిట లాడాయి. ముఖ్యంగా మూడు లాంతర్ల నుండి ఎంజీ రోడ్డు కన్యకా పరమేశ్వరి కోవెల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న వస్త్ర విక్రయ దుకాణాలన్నీ తీవ్ర రద్దీగా కనబడింది. ట్రాఫిక్ ఎక్కడకక్కడ నిలిచిపోయింది. ఆదివారం భోగి పండుగ కావడంతో ఉదయం నుండే పండగ వాతావరణం కనబడింది. పలు దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. పట్టణంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కడకక్కడ నిలిచిపోయింది. గంటస్తంభం వద్ద ట్రాఫిక్ ను నియంత్రణ చేయడంలో పోలీసులు నానా అవస్థలకు గురికాక తప్పలేదు.

విద్యార్థులకు రన్నింగ్ పోటీలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : జి.వి. ఆర్ క్రీడా మైదానంలో స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు పరుగు పందెం పోటీలను ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రతి రోజు క్రీడాలు ద్వారా మానసిక వికాసం తో పాటు ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని ప్రతి ఒకరు వ్యాయమం చేయలని మంచి ఆహారం తీసుకోవాలని, అన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ముగింపు రోజును ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

మజ్జి గౌరీ హౌసింగ్ కాలనీ లో భోగి

విశాలాంధ్ర-బెలగాం : మజ్జిగౌరి హౌసింగ్ కాలనీలో ప్రతీ సంవత్సరం భోగి మంటలు వేసి కాలనీలోని పెద్దలు, యువత, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నా రు. భోగభాగ్యలతో సమాజం లోని పౌరులందరూ ఉండాలని కోరుకున్నారు. చిన్న పిల్లలు నృత్యాలు చేశారు. కాలనీ పెద్దలు సత్యనారాయణ, సూర్యనారాయణ, వెంకటనాయుడు, ధనుంజయనా యుడు, మల్లికార్జునరావు, అప్పలస్వామి, శశిధర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిరుపేదలకు సర్పంచ్ దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: విజయ రాంపురం బూరిపేట గ్రామంలో వివేకానంద ట్రస్ట్ ద్వారా స్వర్గీయ బూరి అప్పలస్వామి నాయుడు(మాజీ ఎంపీటీసీ) జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రస్తుత సర్పంచ్ బి మధుసూదనరావు పేదవారికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బొత్స అప్పలస్వామి నాయుడు మాస్టర్ మిగతా ట్రస్ట్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

రద్దీగా ఆర్టీసీ కాంప్లెక్స్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజలంతా. కుటుంబ సభ్యులతోతమ స్వగృహాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణమంతా వేలాది మందితో కిక్కిరిసిపోయింది. బస్సులు ఎక్కడానికి ప్రయాణికులంతా పోటీపడ్డారు. ప్రధానంగా విజయనగరం శ్రీకాకుళం జిల్లాల నుంచి వలస కూలీలు విశాఖ,విజయవాడ , రాజమండ్రి, హైదరాబాద్, చెన్నైలో పనులు ఎక్కువమంది చేసు కుంటారు. ఉద్యోగాలు చదువులు కోసం పలు ప్రాంతాల్లో ఉన్న వారంతా తమ స్వగృహాలకు వస్తుండడంతో ఆర్టీసీ బస్సులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడింది. ఆదివారం,బొబ్బిలి, విశాఖపట్నం, రాజాం, సాలూరు ప్లాట్ఫారం వద్ద విపరీతమైన రద్దీ కనబడింది దీనిని గుర్తించిన ఆర్టీసీ అధికారులు బొబ్బిలి విశాఖపట్నంలకు 25 ప్రత్యేక సర్వీసులను నడిపినప్పటికీ రద్దీ తగ్గే పరిస్థితి లేకుండా పోయింది. బస్సులు రద్దీని గుర్తించిన ప్రైవేట్ వాహనదారులు ధరలను విపరీతంగా పెంచేశారు. ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ముచ్చట గొలిపిన ముగ్గులు

హోరా హోరీగా నియోజకవర్గ స్థాయి పోటీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ శివారు పుణ్యగిరి కళాశాల వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ నేతృత్వంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలు ఆదివారం హెూరాహెూరీగా జరిగాయి. ఈ పోటీలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ప్రారంభించారు. కాగా శనివారం ఐదు మండలాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి ఐదు స్థానాల్లో విజేతలుగా నిలిచిన 25 మంది నియోజకవర్గ స్థాయి పోటీల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి, భోగి తెలుగు సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ముగ్గులు వేసి రంగులు అద్ది పలువురిని అబ్బురపరిచారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ మహిళలు సంక్రాంతి పండుగ సమయాల్లో ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేస్తుంటారని, వాటిల్లో వారి సృజనాత్మక శక్తి కనిపిస్తుందని, అలాంటి ప్రతిభను వెలికి తీసే పోటీల్లో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. అందరూ ముగ్గులను అందంగా వేశారని, మొదటి ముగ్గరిని ఎంపిక చేయడానికి కష్టపడాల్సి వచ్చిందని, బహుమతులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని గుర్తు చేశారు. విజేతలను, పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు.

నియోజకవర్గ స్థాయి ముగ్గులు పోటీల విజేతులు వీరే..

లక్కవరపుకోట మండలంకి చెందిన ఇమంది అనూష ప్రథమస్థానంలో నిలిచి రూ.20వేలు నగదు బహుమతి సాధించగా చలమూరి చిట్టితల్లి (వేపాడ మండలం- రూ.15 వేలు రూపాయలు), కటకం జితేంద్ర కళ్యాణి (జామి మండలం-రూ.10 వేలు రూపాయలు), కర్రి కళ్యాణి (కొత్తవలస మండలం-రూ.05 వేల రూపాయలు), కొట్యాడ గోవర్ధిని (వేపాడ-రూ.05 వేల రూపాయలు) నగదు బహుమతులను వరుసగా గెలుచుకున్నారు. విజేతలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత గొంప క్రిష్ణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లగుడు రవి కుమార్ (టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు -జామి), గొరపల్లి రాము (టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు - కొత్తవలస), గొంప వెంకటరావు (టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు- వేపాడ), రాయవరపు చంద్ర శేఖర్(విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), రెడ్డి పైడి బాబు (మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు - జామి), గుమ్మడి భారతి (నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు), జుత్తాడ రామసత్యం (మండల పార్టీ సెక్రటరీ-ఎస్. కోట),ఇప్పాక త్రివేణి గారు(మాజీ సర్పంచ్ -జామి), నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తిన పాల్గొని ముగ్గుల పోటీలను

శ్రీ పాపమ్మ పేరంటాల పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-వేపాడ : భోగి పండుగను పురస్కరించుకొని మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన కొట్యాడవారి ఇంటి ఇలవేల్పు శ్రీ పాపమ్మ పేరంటాలు గుడికి, పాటూరు గ్రామం నుండి ఎల్ కోట మండలంలోని నిడిగట్టులో వెలసిన పాపమ్మ పేరంటాల అమ్మవారికి కావిడ ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీ పాపమ్మ పేరంటాలు అమ్మ వారి పాదయాత్ర ఎల్.కోట జంక్షన్ కి చేరగానే గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వాళ్ల అప్పల బుచ్చిరాం ప్రసాద్, దంపతులు పాదయాత్రలో పాల్గొని శ్రీ పాపమ్మ తల్లి పేరంటాల ప్రతిమలను తలపై ఎత్తుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ మూడేళ్లకు ఒకసారి పాటూరు గ్రామం నుండి నిడిగట్టు అనే గ్రామంలో వెలిసిన పాపమ్మ తల్లికి కొట్యాడ, ముమ్మన కుటుంబీకులు గ్రామంలో పెద్దలు ఈ కార్యక్రమాలు పాల్గొని,అమ్మవారికి పసుపు,కుంకుమ,చీర శారీలు ఆనవాయితీగా పెట్టడం జరుగుతుంది.ఇది శుభ పరిణామం అన్నారు.అలాగే పేరంటాలు గుడి దగ్గర వనభోజనంగా, పాటూరు గ్రామ ప్రజలు చూట్టు పక్కల ఉన్న ప్రజలు కూడా భోజనాలు చేసి వారి ఆనందాన్ని పంచుకుంటారన్నారు . ఈ కార్యక్రమంలో వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి,పాటూరు సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి,ఎల్.కోట మాజీ ఎంపీటీసీ మళ్ళ రామకృష్ణ, ఎల్.కోట గ్రామ పార్టీ అధ్యక్షులు పుట్టా శ్రీను, కొట్యాడ ముమ్మన కుటుంబ సభ్యులు, పాటూరు గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పనికిమాలిన జి.ఓ లను తగలబెట్టిన బంగార్రాజు

విశాలాంధ్ర-భోగాపురం : వైసిపి ప్రభుత్వం ఇచ్చిన చెత్త జి.ఓ లను నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జి కర్రోతు బంగారు రాజు భోగి మంటల్లో వేసి తగలబెట్టారు. ప్రజలను ప్రస్తుత వైఎస్ఆర్ ప్రభుత్వం పనికిమాలిన జి. ఓ తెచ్చి ఇబ్బంది పెడుతోందని, వాటన్నిటినీ భోగి మంటల్లో వేసి తగలబెట్టామని ఆయన అన్నారు. రానున్న టిడిపి ప్రభుత్వం ప్రజలందరికి సుపరిపాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ,క్లస్టర్ ఇంఛార్జి దాసరి అప్పలస్వామి ,తెలుగుయువత పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు ,మండల తెలుగుయువత అధ్యక్షులు సరగడ తోగులురెడ్డి ,గ్రామ టీడీపీ అధ్యక్షులు చింతపల్లి రామకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో పండగ వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో జడ్పీటీసీ జిల్లా వైఎస్సార్ పార్టీ కార్యదర్శి, వలిరెడ్డి శిరీష, శ్రీనివాస నాయుడు, నివాసగృహం వద్ద భోగి పండుగ సందర్భంగా భోగి మంటను వెలిగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగువారు, ఆంధ్రా, తెలంగాణ ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ చాలా ముఖ్యమైనవి. ఈ పండుగ సమయంలో కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు, భోగి మంటలు, పిండి వంటలు, ఇంటింటా ముగ్గులతో తెలుగు లోగిళ్లన్నీ కళకళలాడుతాయి. మన తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకలోనూ సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అంటారు. ఈ పండుగకు ఒకరోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు అన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, వైఎస్సార్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు అందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా భగవంతుడు భోగ భాగ్యాలు ప్రసాదించాలని ,అందరూ ఆరోగ్యాంగా, అనందంగా ఉండాలి అని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా %భ్రా౼ఖ% అధ్యక్షులు వలిరెడ్డి రవీంద్ర నాయుడు, పద్మా, శివాలయం డైరక్టర్ ప్రభాత్ కుమార్, అద్దురి రామకృష్ణ, మలిపెద్ది రాజశేఖర్, చంద్రశేఖర్ గుప్త, పేకాపు ప్రసాద్, మహంతి మురళీ, దబ్బాడ ఆనంద్, చిన్ని కుటుంబ సభ్యులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

చీకటి జీవోలను దహనం చేసిన జనసైనికులు

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రజా వ్యతిరేక చీకటి జీవోలను ఆదివారం స్థానిక అశోక్ బంగ్లాలో విజయనగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అతిధి గజపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర పాలనను కొనసాగిస్తూ సైకో ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో వనరుల దోపిడీ, బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెరిగాయని విమర్శించారు. వైసిపి పాలనలో హంగు, ఆర్భాటమే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందన్నారు.రాష్ట్రంలో ఖూనీ చేయబడ్డ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ వి పి రాజు, బి నర్సింగరావు,ప్రసాదుల వరప్రసాద్, ఆదాడమోహన్ తదితర నేతలు పాల్గొన్నారు

అన్ని వీధుల్లో బ్లీచింగ్

విశాలాంధ్ర-సీతానగరం: సంక్రాంతి పండగ సందర్భంగా మండలం లోని పెదబోగిల మేజర్ పంచాయతీలోని సీతా నగరం, పెద భోగిలి, అప్పయ్యపేట, బుడ్డిపేట గ్రామాల్లో శనివారం నాడు గ్రామాల్లో శానిటేషన్ శానిటేషన్ చేయించినట్లు పెదబోగిల మేజర్ పంచాయతీ సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ గరికియ్య , ఈఓ వెంకటరావు సెక్రెటరీ సుధారాణిలు తెలిపారు.

పిఎం జన్‌మన్ కార్యక్రమంపై నేడు ఆన్ లైన్‌లో మాట్లాడనున్న ప్రధానమంత్రి

గిరిజనులతో పి.ఎం నరేంద్రమోడి ముఖాముఖి ప్రసారానికి కిల్తంపాలెంలో ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా బలహీన గిరిజన సమూహాలు(పివిటిజి)ల కోసం ప్రారంభించిన పి.ఎం. జన్ మన్(ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం అమలుపై భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి జనవరి 15వ తేదీన ఆయా వర్గాల వారితో ఆన్‌లైన్ ద్వారా ముఖాముఖిలో పాల్గొంటున్నారు. దేశంలోని ఎనిమిది జిల్లాలకు చెందిన పివిటిజి గిరిజనులతో ప్రధానమంత్రి ముఖాముఖి నిర్వహిస్తారని, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు విజయనగరం జిల్లాలో గంట్యాడ మండలం కిల్తంపాలెం పంచాయతీ డెప్పూరు గిరిజన గ్రామంలో యీ ముఖాముఖి ప్రత్యక్ష ప్రసారం వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు గిరిజన సంక్షేమాధికారి టి.చంద్రశేఖర్ రావు చెప్పారు. ఈ సందర్భంగా గిరిజన సహకారసంస్థ, గృహనిర్మాణ శాఖ, స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యం, వికసిత్ భారత్‌లకు సంబంధించిన స్టాళు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమం ప్రసారం జరుగుతుందన్నారు. జిల్లాలో 4 వేల మంది పివిటిజి గిరిజనులు వున్నారని వారందరికీ పి.ఎం.జన్ మన్ పథకం వర్తిస్తుందని గిరిజన సంక్షేమ అధికారి పేర్కొన్నారు. ఇప్పటికే యీ పథకం కింద 124 ఇళ్లు మంజూరుకోసం ప్రతిపాదించామని, రూ.10 కోట్లతో 10.2 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి, 170 మంది పివిటిజి తెగల గిరిజనుల ఇళ్లకు తాగునీటిని కొళాయిల ద్వారా అందించేందుకు ప్రతిపాదించామన్నారు. వీరికోసం తెర్లాం మండలం యు.గదబవలసలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. వన్ ధన్ వికాసకేంద్రం ద్వారా మెంటాడ మండలం జి.గుడ్డివలసలో గిరిజన రైతులతో గ్రూపులు ఏర్పాటుచేసి వారి వన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి అధిక ఆదాయం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

నిత్య సేవకుడు.. మా చినబాబు

ఏటా లక్షలాదిరూపాయలతో ధాన ధర్మాలు

అన్న అని పిలిస్తే ఆదుకునే ఆపన్న హస్తం

ఈఏడాది సైతం వందలాదిమందికి వస్త్ర ధానం



విశాలాంధ్ర-జామి: మనం ఆర్థికంగా ఎంత ఎత్తుకు ఎదిగినా తన స్వగ్రామానికి తనను ఆశ్రయించిన వ్యక్తులకు ఎంతో కొంత సాయమందించాలనే భావనతో చాలా మంది ఉంటారు. అయితే వాటిని ఆచరించడం చాలా కష్టమైన పని. అయితే జామికి చెందిన బండారు చినబాబు మాత్రం సాయం అనగానే వెంటనే తాను చేయాల్సిన పనిపై దృష్టి పెడతారు. క్లాస్-1 కాంట్రాక్టర్‌గా ఉన్న ఆయన విశాఖలో స్థిరపడ్డారు. ఈసహాయాల వలన ఆర్థికంగా ఎంత ఇబ్బంది కలిగినా సహాయం పొందిన వారి కళ్ళల్లో ఆనందం చూసి తాను ఎంతో సంతోషిస్తారు. అది ఆయన నైజం. ఏటా లక్షలాది రూపాయలను పలు దేవాలయాలకు, ఆలయ అర్చకులకు, నిరుపేదలకు ఆయన దానం చేస్తునే ఉన్నారు. అన్నా అన్న సంతర్పణ అంటే చాలు ఎన్ని బస్తాలు బియ్యం పంపించాలి అని అటునుంచి ప్రశ్నే సమాధానంగా వస్తుంది. అయ్యా మేం ఇల్లు కట్టుకుంటున్నాం సాయం చేయండి అని అడిగితే నీకు ఏం కావాలి అని అడుగుతారు. వెంటనే అతనికి కావాల్సినవి ఇంటికే పంపిస్తారు. అది అతని ధానగుణం. కానీ ఈవిషయాలు ఎవరికి తెలియజేయరు. ఎటువంటి ప్రచారం చేసినా ఆయన ఇష్టపడరు. అది అతని మనస్తత్వం. కుడు చేస్తే ధానం చేస్తే ఎడమ చేతికి సైతం తెలియకూడదని పెద్దలు చెప్పిన సూత్రాన్ని ఆయన తూచా తప్పకుండా పాటిస్తారు. ఇక విషయానికి వస్తే.. ఈఏడాది సైతం ప్రతీ ఏడాది మాదికరికి భోగీ పండగ రోజున 200 మందికి భోజనం పెట్టి దుస్తులు అందజేసారు. బండారు చినబాబు నేరుగా ఎన్నడూ పంపిణీ పాల్గొనరు. ఆయన తరుపున ఆయన సతీమణి బండారుకరుణ, కుమారుడు సాయి, కుమార్తె వేణుమాధురిలు హాజరై తమ చేతుల మీదుగా జామికి చెందిన పలువురుకి దుస్తులను అందజేసారు. స్థానిక కొత్తలి వారి కోవెల సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి వందలాది మంది చినబాబు అభిమానులు హాజరయ్యారు. వస్త్రదానంతోపాటు గ్రామంలో నిరుపేదలైన 15మందికి ఇంటి నిర్మాణం నిమిత్తం టైల్స్‌ను కూడా అందజేసారు. ఈకార్యక్రమాన్ని లక్షలాది రూపాయాలను వెచ్చించి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈకార్యక్రమ బాధ్యతలను స్థానిక ఎంపిటిసి వేచలపు వరలక్ష్మి, స్థానిక వైసీపీ నేత, చినబాబు అనుచరుడు వేచలపు ఆంజి మాస్టారు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొని చినబాబు చేస్తున్న పనులను కొనియాడారు.